
# విరిగిందేమిటి

విజయానంద్ రాజు



'గాంధీగారి కఱ్ఱ విరిగింది'

'మతి వుండే మాట్లాడుతున్నావా? ఆయనపోయి చాలా కాలమయ్యింది' ఆశ్చర్యపోతూ అన్నాడు అద్వైతాచార్యులు.

'నాకు తెల్సు నువ్వీమాట అంటావని' అన్నాడు మొదటాసామి పంతులు.

'ఇతితకే నువ్వు చెప్పేదేదో సరిగ్గా చెప్పరాదూ రాజ్యాంగ చట్టం తెలుగులో అనువదించినట్లు చెప్పకపోతే' విసుక్కున్నాడు ఆచార్యులు.

'తొందరపడితే ఎలా? కాస్త నిదానంగా విను. గాంధీగారి కఱ్ఱ విరిగిందన్నానా! ఎక్కడ విరిగింది? ఏ గాంధీ గారిది? ప్రశ్నించాలని తెలీదూ?'

'ఓహో నువ్వు చెప్పావుగా యిక తెల్సింది. అసలు విషయం తగలడు.' మరోసారి విసుక్కున్నాడు ఆచార్యులు.

'మన మార్కెట్టు సెంటరుంది తెలుసా? ... ఆ సెంటరులో గాంధీగారి విగ్రహం వున్నమాట జ్ఞాపకం వుందా?

ఆ మార్కెట్టులో గాంధీగారి విగ్రహానికి చేతిలోవున్న కఱ్ఱ విరిగిపోయింది. బహుశా దశాబ్దం అయివుంటుంది. నేను చూస్తున్నది అయిదేళ్లనుంచి. యింతవరకూ ఆయన చేతిలో కఱ్ఱ బాగు చేయించి పెట్టిన నాథుడు లేకపోయాడు. ఆయన పేరుమీద అక్కడ చాలా జయంత్యుత్సవాలు జరిగాయి. నాలుగేళ్ల నుంచి దసరా నవరాత్రి వుత్సవాలు అక్కడే జరుగుతున్నాయ్. ఎలక్షన్లలో పెద్ద పెద్ద మీటింగులక్కడే జరిగాయి. ఒకటేమిటి ఈ పట్టణంలో ఏ మీటింగయినా, ఏ కార్యక్రమమయినా అక్కడే, కఱ్ఱలేక అవస్థపడుతున్న ఆ ముసలిగాంధీ బొమ్మ దగ్గరే జరుగుతూంటాయిగదా! పోయిన ఎలక్షన్లలో రంగులు వేయించేందుకు బద్ధకమో మరేమో తెలీదుకాని విగ్రహం పైనుంచి క్రింది దాకా వెల్ల వేసేశారు. దేశసేవ కర్పించిన ఆయన శరీరాన్ని చూస్తుంటే కళ్లు చెమ్మగిల్లక మానవు. మనవాళ్లు వేసిన తెల్లరంగులో పాలిపోయిన గాంధీగార్ని చూస్తుంటే యిక ప్రాణం ఎంత గిలగిల తన్నుకుపోతోందో నీకేమయినా తెలుస్తోందా? ఆయనకాబట్టి సరిపోయింది. అదే ఏ హిట్లరో, ఏ లెనినో అయితే ఆలోకంనుంచే నిప్పులు కురిపించేవారు. పాపం శాంతిదూత గాంధీగారు కాబట్టి సరిపోయింది. పతులు రెట్టలు వేసినా భరిస్తున్నాడు. పుల్లాకులు ఎగిరి వడినా భరిస్తున్నాడు. అలాంటి వ్యక్తి చిహ్నానికి ఈ నాటి లోకంలో ఎలాంటిగతి పట్టిందో ఏ వ్యు జ్ఞనా ఊహించావా ఆచార్యులూ?...' తనబాధ అంతా ఒక్కసారి వెళ్లగక్కుకున్నాడు పంతులు.

'గాంధీగారిమీద నీ కింత భక్తి శ్రద్ధలున్నాయని ఈ నాడే తెల్సింది నాకు... సరే యింతకీ ఏంచేద్దామంటావ్?'

'విరిగిన కఱ్ఱస్థానంలో మంచికఱ్ఱ

ప్రతిష్ఠ చేయడమే...'

'అదేమిటి మళ్లా ప్రతిష్ఠ అంటున్నావ్ కొంపతీసి విగ్రహాన్నికూడా మార్చేద్దామనా నీ వుద్దేశ్యం ?'

'అబ్బే ఉచ్చారణ చక్కదనంకోసం అలా మాట్లాడాను. క్రొత్తకర్ర పెట్టడమే...'

'దీనికింత తతంగ మెందుకూ. మన ఛైర్మన్‌గారితో మాట్లాడితే సరి ...' తేలిగ్గా తీసి పారేశాడు ఆచార్యులు. గంభీరంగా మనసులో నవ్వుకుని ఛైర్మన్‌గారి దగ్గరికి వెళ్లడానికి ఓరోజు మంచిదని నిశ్చయించుకుని లేచి వెళ్లిపోయారు యిద్దరూ తమ నివాసాలకు.

* * *

ఆరోజు మంత్రిగారొస్తున్నారని బహిరంగసభ ఏర్పాటుచేశారు పందిరి అలంకారం, పందిరి క్రింద వేదిక అలంకారం ఈ రెండూ విద్యుద్దీపాల కాంతిలో ద్విగుణీకృతమై పోతున్నాయి శోభాయమానంగా. ఎప్పుడూ లేనిది రోడ్లన్నీ కళకళ్లాడి పోతున్నాయి. ఆ పట్టణమంతా కళకళ్లాడి పోతూనే వుంది. కాని ప్రేక్షకలోకంలో ఓ మూల నిల్చున్న పంతులకిమాత్రం ప్రక్కనున్న కర్రవిరిగిన గాంధీగారి బొమ్మ దీనంగా కనిపిస్తూంది. మంత్రిగారి వుపన్యాసం సాగుతూనే వుంది. అయితే పంతులుగారి మనసు గాంధీగారి విగ్రహంమీదే వుంది. ఉపన్యాసంమీద మనసు లగ్నం కావటం లేదు. అయిదునెలల క్రిందట తనూ ఆచార్యులూ కలిసి విగ్రహంగురించి ఛైర్మన్‌గారి దగ్గర మాట్లాడిన విషయాలే జ్ఞప్తికి రాసాగాయి.

ఆనాడు;

'నమస్కారమండి శంకరయ్యగారు.'

'నమస్కారం...ఏమండి పంతులుగారిలా వచ్చారు...ఓహో ఆచార్యులుగారు కూడా వచ్చారు కూర్చోండి...ఏమిటి విశేషం' ఛైర్మన్ శంకరయ్యగారి ఆదరణ చూసి పైకి నవ్వకుండా వుండలేక పోయారిద్దరూ.

'గుళ్లో పూజలనీ బాగా జరుగుతున్నాయాండీ ఆచార్యులగారూ' ఖరీదైన సిగరెట్టు హాగ్గా కాలుస్తూ అడిగారు శంకరయ్యగారు.

'ఏదో మీదయవల్ల' అనక తప్పలేదు ఆచార్యులు గార్కి.

'నాదేముందండి అంతా ఆ భగవంతుడిదే' చేయెత్తి భగవంతుని క్కాబోలు నమస్కరిస్తూ అన్నారు ఛైర్మన్‌గారు.

'అహాఁ అలా అనకండి భగవంతుని దయతోబాటు మీదయ కూడా వుండాలి మాలాంటి వార్కి' నోరుమూసుకుని కూచోలేక శృతి కలిపాడు పంతులు. చిరునవ్వునవ్వి వదిలేశారు శంకరయ్యగారు ఠీవిగా.

ఊరికే కూర్చోవడం భరించలేక పంతుల్నిగిల్లాడు ఆచార్యులు, అసలు విషయం ఆరంభించు అన్నట్లు. గానకచేరీ ప్రథమ రిహార్సల్‌లా ఒక్కసారి కంఠం సవరించుకుని వాళ్లు మాట్లాడే విషయానికి నాంది ప్రస్తావనగా అన్నాడు పంతులు.

'మీతో ఒక ముఖ్యవిషయం విన్నవించుకుందామనీ...'

'ఏమిటో చెప్పండి ...' కుర్చీలోంచి ముందుకి వంగాడు ఛైర్మన్.

'అదే మన మార్కెట్‌లో గాంధీగారి బొమ్మగురించి ...' మళ్లీ నసిగాడు అర్థం చేసుకుంటారేమోనని.

'ఊఁ బొమ్మ ... ఏం చెయ్యాలి ? ఏమయ్యింది ?' అడిగారు ఛైర్మన్‌గారు

నరనాడులూ క్రుంగిపోయాయి పంతులికీ, ఆచార్యులుగార్కి ఒక్కసారిగా — బొమ్మఅని చెప్తే చాలు మిగిలింది ఆయన అర్థం చేసుకుంటా రనుకున్నారా యిద్దరూనూ. అయితే ఛైర్మన్‌గారు కార్లలో సంచరించడం ఆయన దృష్టికి కర్ర విరిగిన గాంధీగారిబొమ్మ కనపించదని గ్రహించలేక పోయారు ఆయన పెద్దవారు. ఆయనకేంటి కిలాంటి 'అతుకుల బొమ్మలు, చెట్లక్రింద పస్తులుండే జీవచ్ఛవాలూ కనుపించవనీ వాళ్లకేం తెలుసు. మీటింగులతోటీ, డిన్నర్లతోటీ, టీపార్టీల తోటీ కాలాన్ని అమూల్యంగా వాడుకుంటున్నామనుకుంటున్న పెద్దవాళ్లకి అసలు ఆకలంటూ ఒక పీడపిశాచం ఈ ప్రపంచంలో వుందని అది అర్భకుల్ని పట్టుకు పీడిస్తోందని వాళ్లకి తెలీదని వీళ్లిద్దరూ తెల్సుకోలేక పోయారు. మెత్తని పరుపులమీద కూర్చుని కారు కుదుపులుకూడా తెలీని ఆ పెద్దవాళ్లకి గతుకులరోడ్లూ, అతుకుల బతుకులు వుంటాయని తెలీదని [illegible] పంతులులాంటి బి. సి. నాటి మనుష్యులకి ఆధునికమనిషి మనస్తత్వాలు తెలీవు. ఎంతో మంది అర్భకుల నెత్తిమీద కాలేసి బలవంతులు పైకి పోదామని ప్రయత్నిస్తున్నారని ఇంకా కొంతమందర్థం చేసుకోలేక పోతున్నారు. ఇది ప్రజాస్వామ్యం. స్వామికాధికారంతో తమ తమ బాగోగులు వారికి వారు చూసుకోవడమే కాని ఒకళ్లకోసం అవస్థపడడం అన్నది లేదు.

'ఊఁ...బొమ్మ ఏమైంది?...' ఛైర్మన్ శంకరయ్యగారి పిలుపుకి ఈ లోకంలోకి వచ్చారు పంతులూ, ఆచార్యులూనూ. ఇంక పూర్తిగా బొమ్మగురించి చెప్పడం మంచిదనుకొని మొదలెట్టాడు పంతులు.

'గాంధీగారి విగ్రహానికి చేతిలో కర్ర విరిగిపోయి చాలాకాలమయ్యింది. వచ్చే నెలలో గాంధీగారి జయంత్యుత్సవాలు జరుగబోతున్నాయి. ఆ కర్ర బాగుచేయించి పెట్టి బొమ్మకి రంగులు వేయించి బొమ్మ చుట్టూవున్న చెత్త చెదారం తీయించేసి అక్కడ శుభ్రంచేస్తే బాగుంటుందని...'

'ఏమిటండి పంతులుగారూ మీరు చెప్పేది నేనా దృష్టిలో లేననుకున్నారా ?'

'అమ్మమ్మ ఎంతమాట...క్షమించండి మీ రలా భావించుకోవద్దు. మీకు ఖాళీ లేదేమో మీరా పనిని ఎవరికేనా పురమాయిస్తారని...'

నసిగాడు పంతులు లోపల్లోపల ఎలా వున్నా పైకిమటుకు భక్తి శ్రద్ధలు చూపుతూ...

'ఖాళీ లేకపోవడ మేమిటండీ మన ప్రియతమ నాయకుని విగ్రహాన్ని బాగు చేయించడానికి వ్యవధి లేకపోవడమా! నేనే స్వయంగా దగ్గరుండి చేయిద్దామనుకుంటున్నాను. చుట్టూ చిన్నపార్కు కట్టిద్దామనుకుంటున్నాను. దానికి తగిన హంగులన్నీ ఏర్పాటు చేశారు. వచ్చేవారం పని ప్రారంభమవుతుంది' చిన్నగా పోజుయిస్తూ అన్నారు ఛైర్మన్‌గారు.

'మాకు తెల్పండి శంకరయ్యగారూ మీరు ప్రజాసేవలో ఎంత కష్టపడుతున్నదీ. మేము చాలా తొందరపడ్డాము గాంధీగారి బొమ్మగురించి. క్షమించండి!'

ఆవేశాడు పంతులు; ఆ వెంటనే ఆచార్యులు. సంభాషణ ముగింపుకొచ్చి ఎలాగో బయటపడితే చాలని వాళ్ళ ఆలోచన. ఛైర్మన్‌గారు మాట్లాడుతున్నంత సేపు వీళ్ళిద్దరి మొహాలు చిన్నతరహా వానజల్లు వచ్చినట్లు తడిసిపోయింది. అందుకని ఆ ఎంగిలి తుంపర్లను ప్రక్షాళనం చేసుకోడానికి యింటికివెళ్ళి శుభ్రంగా స్నానం చెయ్యాలని వాళ్ళబాధ.

'ఇక వెళ్ళొస్తామండి శంకరయ్యగారూ... నమస్కారం' జంటగా కోరస్ పలికినట్లు పలికి బయటకు వచ్చారు పంతులూ, ఆచార్యులూను. ఛైర్మన్‌గారి కాంపౌండు గేటుదాటాక సిల్లీగా ఒకరి ముఖం మరొకరు చూచుకున్నారు, ఛైర్మన్‌గారి ఆదూకుడికీ, అమాటవారి పడుపుకూ కారణం ఇదేకదూ అన్నట్లు.

# ఒరిగిందేమిటి

మొదట ఆచార్యుల కర్థం కాలేదు. పంతులు సీసా ఆకారాన్ని గాలిలో చూపిస్తే 'ఓహో' అన్నాడు.

*　　*　　*

ఆనాడు ఛైర్మన్‌గారి దగ్గర మాట్లాడిన మాటలు పంతులు హృదయంలో గింగురు మంటున్నాయి. గాంధీగారి విగ్రహానికి చేతిలో విరిగినకర్ర అలానేవుంది. సభాలంకరంకోసం కాబోలు సల్లటి కాగితం విరిగినకర్ర చుట్టూ అందంగా చుట్టి కొత్తకర్రని మరపింప జేసారు. మంత్రిగారి ఉపన్యాసం అయినట్లుంది. ఊళ్ళో ఒక పెద్దమనిషి మాట్లాడుతున్నాడు: 'మన ఛైర్మన్ శంకరయ్యగారి కార్యదీక్ష, సేవాతత్పరత అనుపమానములు. మన స్టేజి మీదనున్న ఈ మంత్రిగారినుండి పుణికి పుచ్చుకున్నారా అనిపిస్తోంది. ఈ గురుశిష్యులిద్దర్నీ చిరకాలం చిరంజీవిగా వుండేట్లు ఆశీర్వదించమని భగవంతుణ్ణి వేడుకుంటున్నాను. దుమ్ము ధూళితోవున్న మన వూరికి సిమెంటురోడ్లు భాగ్యం ఎక్కడిది? మన ఛైర్మన్‌గారి చలవే! మన పట్టణానికి ట్యూబులైట్లు విద్యుద్దీపాలు పెట్టిందెవరు? మన ఛైర్మన్‌గారే!' ఆలైట్లు ఒక్క పున్నమినాడే వెలుగుతాయని బహుశా మరచిపోయుంటాడా పెద్దమనిషి' చిన్నగా తనలో తను కామెంటరీ యిచ్చుకున్నాడు పంతులు. 'బీద విద్యార్థుల సత్రము ఎవరిచలువ!'


'ఎవరి చలువైనా అన్నత్రము ముష్టివాళ్ళకీ, సాధువులకీ ఆట పట్టుగావుండి పొరబాటునకూడా పోపువాసన వినిపించదనీ తెలీదు కాబోలా పెద్దమనిషికి' గొణుక్కున్నాడు పంతులు తనలో తను.

'అధికంగా రేషనుబియ్యం స్టోరులు లేచి ప్రజలకి అందుబాటులో వున్నాయి. ఆ చలువంతా యీ"యనదే మన ఛైర్మన్‌గారిది!

'పీడిమొహం తగలెయ్యా! రేషను కొట్టులో బియ్యం తినేకంటే పస్తులుండడం మంచిదని నిన్న నాతోఅన్న పెద్దమనిషి ఈరోజు...ఏమిటి మతిపోని పోలేదు కదా' భగ్గున మండిపోతున్న హృదయాన్ని జోకొట్టాడు పంతులు.

'మన పట్టణంలో కాలేజీ వస్తుంది... వస్తుందని మురిసిపోయిన మనకి నిరాశ మిగిలిందని చెప్పడే ఈ పెద్ద మనిషి' పంతులు హృదయం గోలపెట్టింది.

ఆ పెద్దమనిషి ఛైర్మన్‌గార్ని మధ్య మధ్య మంత్రిగార్ని ఏవేవో చెప్తూ పొగిడేస్తున్నాడు. అతని వాక్ప్రవాహానికి అడ్డులేనట్లుంది. అది స్వతసిద్ధమైన ఆవేశమో, లేక... ప్రభుత్వం నిషేధించినా పబ్లిక్ మార్కెట్‌లో తేరగా దొరుకుతున్నదాని ప్రభావమో! క్షణక్షణానికీ ఆ పెద్దమనిషి ఆవేశపడుతున్నాడు. అనేకం సందర్భ రహితంగా వున్నాయి. అసభ్య లక్షణాలున్నాయి. 'సభామర్యాద' అన్నపదాని కసలు అర్థం లేకుండా పోయిందక్కడ. ఉపన్యాసానికొక పద్ధతీ మొదలూ తుదీ లేదు. ఏదో మాట్లాడుతున్నాడు. మాట్లాడుతున్నాడనే కంటే వాగుతున్నాడంటే బాగుంటుంది. ప్రేలుతున్నాడంటే యింకా బాగుంటుంది. యిక వినలేక




పోయాడు పంతులు. భారంగా క్రతత నొక్కుకుని బయల్దేరాడు ఊహాలు విచిత్రంగా మదిలో మెదులుతున్నాయి.

ప్రజాస్వామ్యం ...ప్రజలదే అధికారం. ప్రజలే పాలకులు. నీతి న్యాయం, చట్టం పాలనాధికారంలో కన్నులు కనిపించవు. ప్రజలకోసం పాటుపడేకంటే పవిత్రత కోసం ఏడ్చేకంటే. జేబులు నింపుకోడం కోసం జాగరూకతతో నిమగ్నులయ్యారు. భగవంతుడు సృష్టించి కేవలం గాలి నీరుతో బ్రతుకుతున్న అనేకమంది, జీవులైనా నిర్జీవులుగా వుండి తిండిలేక మలమల మాడుతూ ఆకలిబాధకు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న అర్భకులని పించే బీద ప్రజలు వీళ్ళకి కనుపించరు. వీళ్ళ ఎత్తయినమేడల నీడల్లో తలదాచుకొంటున్న నిర్గాశయులు, వాళ్ళకి కనుపించరు. ప్లిమత్ కార్లలో వెళ్ళిపోతున్న మహాంధులకి కుంటితో నేల దేకుతున్న నికృష్టజీవుడు కనిపించడు. పైవాళ్ళ చూపులు పైపైనే వుంటాయి. కష్టించి పనిచేసి అంతమాత్రమే ఫలితం పొంది నిరాశ చెందే శ్రమజీవులు వాళ్ళ దృష్టిలోకి రారు. రెక్కలుముక్కలు చేసుకొని ప్రకృతి మాతను మానవజీవితానికి కనుగుణమైన స్థితిలో రూపకల్పన చేస్తూ 'కేవలం కూలివాడి బ్రతుకుగా బ్రతుకుతున్న శ్రమజీవుని బ్రతుకు గురించి ఒక్కసారి కూడా యోచించరు పెద్దవాళ్ళు. హుఁ...వాళ్ళకీ వీళ్ళకీ పొంతన కుదరదు. ఇవి రెండూ సమాంతర రేఖలు. యివి రెండూ అన్వయించుకోవు. ఒకనాటికైనా ఆ సమాంతర రేఖలలో ఒకరేఖ వక్రరేఖగా మారాలి. మారుతుంది. అప్పటిదాకా ఈ అనుభవాలు తప్పవు. ప్రజలే ఎప్పటికైనా దీన్ని తీర్చిదిద్దాలి.

'ఇంక ఆలోచించకు' బలంగా మనసును కట్టేశాడు పంతులు.

ఎదురుగా గోపాలస్వామిగుడి అరుగు మీద కనుపించాడు ఆచార్యులు. నవ్వుతూ పంతులి వాలకంచూసి అన్నాడు:

'జరిగిందేమిటి?' అని. అదే ప్రశ్న తిరిగి వేశాడు ఆచార్యుల్ని. పంతులు పేలవంగా నవ్వుకుని యిద్దరూ చెరోవైపు వెళ్ళిపోయారు.




నిజానికి తొండలు బల్లులు విష జీవులు కావు. అంటే వాటి కాటు వల్ల మనకు మరణం సంభవించదు (అంతేకాదు. బల్లిపడిన ఆహారం విషం అని ప్రతీతి ఉంది. అది కూడా శాస్త్రీయంగా రూఢి కాదు) కాని హెలోడెర్మా అనే అమెరికా తొండ మాత్రం విషజీవిగా చెప్పకోవాలి. ఇవి మెక్సికో అరిజోనా ఎడారుల్లో ఉంటాయి. దీన్నే 'గిలా మాన్స్టర్' అని అంటారు.

వీటి విషయంలో కొట్టవచ్చేటట్టు కనబడేది, వాటి వర్ణవిశేషం. ఎరుపు, తెలుపు, నలుపు, నారింజపండు వర్ణాల పూసలవంటి నిర్మాణాలలో అలంకరింపబడిన అందమైన చర్మం దీని సొత్తు. కాని నడక వికారంగా ఉంటుంది. శరీరం పుష్టిగా కనబడుతుంది. తోక చాలా దుబ్బుగాఉంటుంది. ఈ తోకే దీని ఆహారం అన్నా తప్పు లేదు — కొరికి తింటుందని కాదు దానిలో క్రొవ్వు నిలవఉంటుంది. నెలల తరబడి ఆహారం లేకపోయినా దాని లోని క్రొవ్వు గ్రహించి గడిపేస్తుంది.

పాముకు విషం, పై దవడనుంచి వస్తుంది. కాని దీనికి క్రింది దవడ లోంచి స్రవిస్తుంది. పైగా విషం దంతాలలోంచి సునాయాసంగా ప్రయాణించేసే ఏర్పాటు, పాముల్లో లాగా లేదు. హెలోడెర్మా కరచినప్పుడు, తలక్రిందులుగా తిరుగుతేనే తప్ప, విషం గాయంలోకి సులభంగా ప్రవేశించదు. దీని విష ప్రభావం వల్ల మనుష్యులకుకూడా మరణం సంభవిస్తుంది.

ఇతరజీవుల గ్రుడ్లు తిని ఇది బ్రతుకుతుంది. తనుమాత్రం 10, 12 గ్రుడ్లుపెట్టి, గోతుల్లోఉంచి, సురక్షితంగా ఇసకతో కప్పి జాగ్రత పడుతుంది!

—జమ్మి కోనేటిరావు.